క్లుప్తంగా

ఆక్రమణలు తొలగించండి

సత్తుపల్లి: పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలోని ప్రధాన రహదారులు, ప్రభుత్వ అవసరాల కోసం ఉంచిన ఖాళీ స్థలాలను కొందరు ఆక్రమించుకొని షెడ్ల నిర్మాణం చేపట్టారని కాలనీవాసులు కోరారు. ఈ అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఎ.రామారావు, ఎం.జగదీష్, ఆచంట నాగస్వామిలు మున్సిపల్ కమిషనర్ కె.సుజాతను కలిసి బుధవారం వినతిపత్రం అందించారు. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు నిర్వహిస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పాఠశాలల నిధుల నిర్వహణపై తనిఖీలు

కల్లూరు: కల్లూరులోని మండల వనరుల కేంద్రంలో మండలంలోని పాఠశాలల నిధులు నిర్వహణపై బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఏప్రిల్ 1, 2022 నుంచి మార్చి 31, 2023 ఆర్థిక సంవత్సరానికి గాను మంజూరైన నిధులపై రిసోర్స్ పర్సన్‌లు శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డిలు తనిఖీలు నిర్వహించారు. దుస్తుల కుట్టుకూలి, 10వ తరగతి విద్యార్థుల అల్పాహారం, ఆట వస్తువుల కొనుగోలు నిధులు, చాక్ పీసులు, స్టేషనరి తదితర ఖర్చుల నిర్వాహణపై తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో రమేష్, మార్క్, సుజాత, సతీష్, విజయకుమార్, సీఆర్‌పీలు వేలాద్రి, రవీంద్ర, కృష్ణ, షఫి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కల్లూరురూరల్: మధ్యాహ్న భోజన వర్కర్స్‌కు పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ తహసీల్దార్ బాబ్జిప్రసాద్‌కు బుధవారం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు, సీపీఐ మండల కార్యదర్శి దయాకర్ రావు, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ మండల నాయకులు సత్యవతి, రమాదేవి, అప్సర్, అప్పమ్మ, నాగమణి, రాజకుమారి, ధనమ్మ, సైది, జమున తదితరులు పాల్గొని వినతిపత్రం అందజేశారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఆర్టీసీ కండక్టర్ కప్పల బంధం శ్రీను గత నెలలో ఫోన్ పోగొట్టుకున్నాడు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఐ టి.కరుణాకర్ నూతన టెక్నాలజీని ఉపయోగించి పోగొట్టుకున్న ఫోన్‌ను చేధించి బుధవారం బాధితుడికి అందించారు.

రేషన్‌షాపు ప్రారంభం



హనుమతండాలో రేషన్ షాపును ప్రారంభిస్తున్న సర్పంచ్ మోహన్

కల్లూరురూరల్: మండలంలోని హనుమతండాలో బుధవారం రేషన్‌షాపును సర్పంచ్ దరావత్ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని గ్రామాల ప్రజలకు ఈ షాపు అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీలర్ నల్లగట్ల రాకేష్, గిరిజనులు, రేషన్‌కార్డు లబ్దిదారులు పాల్గొన్నారు.

పనిచేయని ఎత్తిపోతలు

- చాలా చోట్ల మూతపడ్డ పథకాలు
- నిలిచిపోయిన మరమ్మతులు
- నిరుపయోగంగా సామగ్రి
- నిర్వహణ లోపంతో నీరుగారిన సాగులక్ష్యం



కాలిపోయిన విద్యుత్ మోటార్లు



మత్కేపల్లిలో నిరుపయోగంగా ఉన్న ఎత్తిపోతల పథకం

చింతకాని: మండల వ్యాప్తంగా మెట్ట భూములను సాగులోకి తీసుకువచ్చేందుకు నిర్మించిన ఎత్తిపోతల పథకాలన్నీ ఆశించిన మేరకు పనిచేయడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కోట్లాది రూపాలయతో నిర్మించిన పథకాలు నిరుపయోగంగా మారాయి. మండలంలో మత్కేపల్లి, తిమ్మినేనిపాలెం, సీతంపేట, జగన్నాధపురం, చింతకాని, లచ్చగూడెం, బొప్పారం గ్రామాల్లో నిర్మించిన ఎత్తిపోతల పథకాల్లో కేవలం చింతకాని, జగన్నాధపురం గ్రామాల్లోని ఎత్తిపోతల పథకాలు మాత్రమే పనిచేస్తున్నాయి. సంబధిత నిర్వహరణ కారణంగానే కాకుండా రైతుల అవగాహన లోపం, నిధుల కొరత ఈ పథకాల నిర్వహణకు సమస్యగా మారిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ పథకాలు ఆశించిన మేరకు లక్ష్యాన్ని సాధించడంలో విఫలమౌతున్నాయన్న విమర్శలు ఉన్నాయి.

మండలంలోని పనిచేయని ఎత్తిపోతల పథకాలు ఇవే..

- మత్కేపల్లి గ్రామంలో మున్నేరుపై నిర్మించిన ఎత్తిపోతల పథకం గత పదహారేళ్లుగా నిరుపయోగంగా మారింది. దీనిని స్వర్ణజయంతి గ్రామస్వరాజ్‌గార్ యోజన పథకం కింద రూ.27.64 లక్షల వ్యయంతో నిర్మించారు. ఈ పథకం ద్వారా 194 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తుంది. 16 ఏళ్ల క్రితం మున్నేరుక వచ్చిన వరదలకు ఈ రెండు 30 హెచ్‌పీ విద్యుత్ మోటార్లు, స్టార్టర్లు, మీటర్లు పూర్తిగా పాడైపోయాయి.
- అలాగే బొప్పారం గ్రామంలోని ఎత్తిపోతల పథకం కూడా విద్యుత్ సమస్యతో మోటార్లు, స్టార్టర్లు కాలిపోవటమే కాకుండా షెడ్ పూర్తిగా ధ్వంసమై పూర్తిగా నిరుపయోగంగా మారింది. దీంతో ఈ పథకం ఆయకట్టు కింద ఉన్న 100 ఎకరాల్లోని పంటపొలాలు బీడు భూములుగా మారాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- లచ్చగూడెం ఎత్తిపోతల పథకం గత 15 ఏళ్ల నుంచి పనిచేయటం లేదు. విద్యుత్‌మోటార్లు, స్టార్టర్లు కాలిపోయాయి. దీనికి తోడు పైపులైన్ కూడా పూర్తిగా ధ్వంసమైంది. ఈ పథకం ఆయకట్టు కింద ఉన్న సుమారు వంద ఎకరాల్లోని పంటపొలాలకు సాగునీటికై అనేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోయారు.
- సీతంపేట ఎత్తిపోతల పథకం గత 17 ఏళ్లుగా పనిచేయటం లేదు. ఫలితంగా 132 ఎకరాల్లోని పంటలకు సాగునీరందక ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రైతులంతా పథకాల మరమ్మతుల కోసం పలుమార్లు నీటిపారుదల కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరిగినప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిరుపయోగంగా ఉన్న ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన మరమ్మతులను చేపట్టి పునరిద్ధరించాలని కోరారు. నీరు లేకపోవడంతో ఈ పథకాల కింద సాగుచేసేటువంటి పత్తి, మొక్కజొన్న, పెసర వంటి మెట్ట పంటలు ప్రశ్నార్థకంగా మారుతుందని రైతులు ఆవేదన చేందుతున్నారు.

పంటలు ఎండిపోతున్నాయి..



ఎత్తిపోతల పథకం ఆయకట్టు కింద ఉన్నటువంటి పంటల సాగునీటికి ఇబ్బందిగా ఉంది. ప్రతి ఏటా వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలను సాగుచేస్తున్నప్పటికీ నీటి సౌకర్యం లేక పంట దిగుబడి వచ్చే పరిస్థితి ఉండటం లేదు. ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నప్పటికీ ఎత్తిపోతల పథకాలు మరమ్మతులకు నోచుకోవటం లేదు.

– నర్సింశెట్టి లక్ష్మీనారాయణ, రైతు, మత్కేపల్లి

మరమ్మతులు చేపట్టాలి..



అధికారులు స్పందించి ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేపట్టి పునరుద్ధరణ చేయాలి. అధికారులు పట్టించుకోకపోవడంతో పథకాలు నిరుపయోగంగా మారాయి. వర్షాలు లేక ఎత్తిపోతల పథకం పనిచేయక ఆయకట్టు కింద పంటలను సాగుచేసే పరిస్థితి లేదు. సాగునీటి విషయంలో రైతుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది.

– చిర్ర నారాయణ, రైతు, మత్కేపల్లి

పూర్వ విద్యార్థుల ఔదార్యం

కారేపల్లి: కారేపల్లి ఉన్నత పాఠశాలలో 1993–94లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని రూ.65వేలు విలువ గల ఆర్వోప్లాంట్‌ను అందిచడంతో దానిని సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రామారావులు ప్రారంభించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాలిక సారయ్య, భూక్యా శంకర్, ప్రభాకర్, హరి, రత్నం, యాకూబ్, ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నియామకాలు చేపట్టాలి

మధిర: విద్యారంగంలో సంక్షోభాన్ని నివారించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలీ, మధిర ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ రావిరాల లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక యూనియన్ ప్రాంతీయ కార్యాలయంలో బుధవారం జరిగిన యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో వినోదరావు, కస్తూరిబాయి, వీరయ్య, ఇబ్రహీం, జీబీఎంఎస్ రాణి, సాధు సమాధానం, భాస్కరరావు, కృష్ణాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలు అందించాలి

మధిర: నూతనంగా బాధ్యతలు చేపట్టిన మధిర సీఐ వసంత్ కుమార్ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు. బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం సీఐని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. సీఐకి అభినందనలు తెలిపిన వారిలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు, బీజేపీ జిల్లా కార్యదర్శి సాంబశివరావు, పట్టణ అధ్యక్షుడు రమేష్, స్వర్ణాకర్, కృష్ణారావు, నరసింహారావు తదితరులు ఉన్నారు.

పాఠశాలల్లో వైద్య శిబిరం

కల్లూరు: కల్లూరులోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, ఎస్‌టీ బాలికల హాస్టల్‌లో బుధవారం ప్రభుత్వాస్పత్రి వైద్యుడు డాక్టర్ నవ్యకాంత్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ రేవతి, హెల్త్ సూపర్‌వైజర్ గుండపనేని రామారావు, విజయనిర్మల, రజని, భారతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్ తనిఖీ

మధిర: మండలంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని బుధవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల లాజిస్టిక్ మేనేజర్ చింతల వెంకటరమణ పరిశీలించారు. ఖమ్మంపాడు కేంద్రంలో జరిగిన టీకాలను, రికార్డులను పరిశీలించారు. అనంతరం మధిర ప్రభుత్వ ఆస్పత్రిలో టీకాల నిర్వహణ, టీకాల నిల్వ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పృధ్వీ నాయక్, సురేష్, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన అవసరం

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని డాల్ఫిన్ స్విమ్మింగ్ పూల్‌లో బుధవారం నేషనల్ స్విమ్మింగ్‌డే సందర్భంగా ఈత పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన సాత్విక్, జ్ఞానదీప్, మన్విత్, సాత్విక్‌లకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. మున్సిపల్ చైర్మన్ మహేష్ రాంబాబురెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాసరావు, అశోక్‌కుమార్, సింగరేణి పీఓ వెంకటాచారి, నిర్వాహకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లతో గ్రామాల రూపురేఖల్లో మార్పు



బోనకల్: రాపల్లిలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న లింగాల, కొండబాల

బోనకల్: సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్పు వస్తుందని జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. మండలంలోని రాపల్లి, జానికీపురం గ్రామాల్లో బుధవారం రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావుతో కలసి శంకుస్థాపన చేశారు. ముందుగా మండల కేంద్రం నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా మార్చిన ఘనత కేసీఆర్‌కే చెల్లిందన్నారు. కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బందం శ్రీనివాసరావు, టీఆర్‌ఎస్ మండల,అధ్యక్ష కార్యదర్శులు చేబ్రోలు మల్లిఖార్జున్, మోదుగుల నాగేశ్వరరావు, బానోత్ కొండ, వేమూరి ప్రసాద్, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, సర్పంచ్‌లు కొమ్మినేని ఉపేందర్, జెర్రిపోతుల రవీందర్, తమ్మారపు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కమలాపురం గ్రామంలో..

ముదిగొండ: మండల పరిధిలోని కమలాపురంలో సీఎల్పీ నేల మల్లు భట్టి విక్రమార్క నిధుల నుంచి మంజూరైన వాటితో నిర్మించనున్న సీసీరోడ్లకు ఎల్ఎస్‌సీఎస్ డైరెక్టర్ వనం ప్రదీప్తబాబు శంకుస్థాపన చేశారు. పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సర్పంచ్ వెంకన్న, ఇన్‌చార్జ్ ఉపసర్పంచ్ అంజయ్య, కోఆప్షన్ మెంబర్ వెంకటేశ్వరరెడ్డి, వీరారెడ్డి, అనంతరాములు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో..

తల్లాడ: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో బుధవారం సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షల వ్యయంతో గ్రామంలోని ఎనిమిది చిన్న రోడ్లను సీసీ రోడ్లుగా వేస్తున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్తారెడ్డి, గ్రామ కార్యదర్శి ఉషారాణి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



వైరా: ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు



సత్తుపల్లిటౌన్: ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



బోనకల్‌లో..

వైరా/సత్తుపల్లిటౌన్/ముదిగొండ/చింతకాని/కల్లూరు/ఏన్కూరు/తల్లాడ/బోనకల్/ఎర్రుపాలెం: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల పిలుపు మేరకు బుధవారం నిర్వహించిన బంద్ వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల్లో విజయవంతమైంది. ప్రైవేట్ పాఠశాలలు ముందుగానే సెలవు ప్రకటించగా ప్రభుత్వ పాఠశాలలను, గురుకులాలు, కళాశాలలను విద్యార్థి సంఘాల నాయకులు మూసి వేయించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. విద్యాసంస్థలు తెరిచి నెల రోజులైనా పాఠశాలల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యకు చిన్నారులను దూరం చేయాలనే కుట్రతోనే విద్యా రంగానికి నిధులు కేటాయించడం లేదన్నారు. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి మౌళిక వసతులు కల్పించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకుడు శివ, వినయ్, నవీన్, సాయి, గోపి, సత్తుపల్లిలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు నాగకృష్ణ, పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి నవీన్, రమ్య, రాజేశ్వరి, అంజలి, జాన్సీ, పరమేష్, కావ్య, రహీం, దిలీప్, మురళీ, దావీదు, సాయిరాం, వెంకటేష్, రాము, కిరణ్, సాయి, సతీష్, నరేష్, గోపి, రాజీవ్, కార్తీక్, పీడీఎస్‌యూ నాయకులు శశి, రాము, డీవైఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు సత్తెనపల్లి నరేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మవరపు యువరాజు, ఉగ్గం సురేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు షేక్ ఖాసీంబాజీ, నాయకులు సతీష్, నరేష్, గోపి, అనీల్, శివ, రామకృష్ణ, రవి, సంతోష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు కల్పించాలి

సత్తుపల్లి: తల్లిదండ్రులు లేని అనాథ విదార్థులకు వృత్తి విద్యా కోర్సుల్లో మూడు శాతం రిజర్వేషన్ కల్పించాలని పేదలనేస్తం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు పాలడుగు దుర్గాప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సత్తుపల్లి అంబేడ్కర్ విగ్రహం వద్ద పేదలనేస్తం సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిజర్వేషనర్ విషయమై తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మండలి, మహిళా, శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనరేట్, ఎంసెట్ కౌన్సిలింగ్ నిర్వాహకులకు, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు ఈమెయిల్, పోస్టుకార్డుల ద్వారా లేఖలను పంపించామని తెలిపారు. సమావేశంలో సాయి, సుధారాణి, రంగ, అప్పారావు, కుమార్, శేఖర్, రామకృష్ణ పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్నే అమలు చేయాలి

వైరా: ప్రభుత్వ ఉద్యోగులకు పాత పింఛన్ విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం వైరాలో సీపీఎస్ ఉద్యోగులు నిరశన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఈ నెల 23న ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశానికి ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కుప్పిశెట్టి సురేష్, జి.శ్రీనివాసరావు, శ్రీకాంత్, వెంకటముత్యం, మధు, కవిత, సుధాకర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఇటు బీఆర్ఎస్.. అటు కాంగ్రెస్ నిరసనల హోరు

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

ప్రభుత్వం రైతులకు సరఫరా చేస్తున్న ఉచిత విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని నిరసిస్తూ బుధవారం అన్ని మండలాల్లోని ప్రధాన సెంటర్లలో, సబ్ స్టేషన్ల ఎదుట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసనలు తెలిపి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. దీంతో పలుచోట్ల భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఉచిత విద్యుత్ కేవలం 3 గంటలు ఇస్తే సరిపోతుందని రేవంత్ రెడ్డి రైతుల పట్ల తనకున్న వైఖరిని బయట పెట్టారని విమర్శించారు.

– సాక్షి నెట్‌వర్క్

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

ఉచిత విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వాఖ్యలను వక్రీకరించి బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారాన్ని నిరసిస్తూ బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రధాన రాహదార్లపై, విద్యుత్ సబ్‌స్టేషన్ల ఎదుట నిరసన తెలిపి ధర్నా నిర్వహించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



కారేపల్లిక్రాస్‌రోడ్డులో రాస్తారోకో చేస్తున్న ఎమ్మెల్సీ తాతా మధు, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్



బోనకల్: రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, నాయకులు



తల్లాడ: అన్నారుగూడెంలో..



చింతకానిలో..



కొణిజర్ల: సబ్‌స్టేషన్ ఎదుట..



వేంసూరు: మర్లపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, నాయకులు



మధిరలో..



పెనుబల్లి: విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట..



ఎర్రుపాలెంలో..



కల్లూరులో..



వైరా: రేవంత్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కల్లూరురూరల్: లక్ష్మీపురంలో..



ముదిగొండలో..



కొణిజర్లలో..



బోనకల్‌లో..



వేంసూరు: రాయుడుపాలెం సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



సత్తుపల్లిటౌన్: ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మానవతారాయ్



మధిర: మధిర- వైరా ప్రధాన రహదారిపై..



ఎర్రుపాలెం: ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కల్లూరు: రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



సత్తుపల్లి: గంగారంలో..



వైరాలో..



వేంసూరు: నిరసన ర్యాలీలో దయానంద్, నాయకులు



కారేపల్లి క్రాస్‌రోడ్డు సబ్‌స్టేషన్ ఎదుట ..